క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



దుత్తలూరు: రాచవారిపల్లికి చెందిన షేక్ ఖాసింబీకి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.33 వేల చెక్కును వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి బ్రాహ్మణపల్లిలోని తన నివాసంలో గురువారం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఖాసింబీ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆదుకున్నామని ఆయన తెలిపారు. జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

29 మద్యం సీసాల స్వాధీనం

ఉదయగిరి: గండిపాళెంలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారనే సమాచారంతో ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. చుండ్రు వెంకటేశ్వర్లు వద్ద 29 మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

పేకాట స్థావరంపై దాడులు

కొండాపురం: తూర్పుఎర్రబల్లిలో పంట పొలాల్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఎస్సై షేక్ ఖాజావలి తన సిబ్బందితో గురువారం దాడులు నిర్వహించారు. ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. రూ.8,500 నగదు స్వాధీనం చేసుకున్నారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా వల్లూరు

సోమశిల: అనంతసాగరం మండల బీజేపీ అధ్యక్షుడిగా వల్లూరు రాజేష్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జిరెడ్డి అభినందనలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

చేజర్ల: పుట్టుపల్లి, గొల్లపల్లిలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ మధులత గురువారం తనిఖీ చేశారు. కేంద్రాల్లోని వసతులను పరిశీలించి ఓటర్లకు అవసరమైన తాగునీరు, విద్యుత్, తదితర సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలతో ఎన్నికలపై సమీక్షించారు. ట్రెయినీ కలెక్టర్ సంజనసింహ, తహసీల్దార్ కృష్ణ, డీటీ విజయ్ పాల్గొన్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట ఎస్సైగా ప్రసాద్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా గూడ్లూరు స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏఎస్‌పేటకు వచ్చారు. తొలుత హజరత్ ఖాజానాయబ్‌రసూల్ దర్గాను దర్శించుకున్నారు.

ఏటీఎం నమూనా లాభదాయకం

ఆత్మకూరురూరల్: ఎనీ టైం మనీ (ఏటీఎం) నమూనాలో సాగు లాభదాయకమని ఏటీఎం అడిషనల్ డీపీఎం మునిరత్నం పేర్కొన్నారు. కరటంపాడులో డంపింగ్ యార్డులో ఏటీఎం మోడల్‌ను ఆర్బీసీ రీజనల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవిచంద్రతో కలిసి గురువారం పరిశీలించారు. ఏటీఎం నమూనాలో అన్ని రకాల కూరగాయలను సాగుచేయడం ద్వారా నెలకు రూ.15వేల నుంచి రూ.20వేల వరకు ఆదాయం పొందవచ్చునని తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థుల మానవహారం



సోమశిలలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు: 'ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంతో సమానం. ఓటు విలువను ప్రతిఒక్కరూ గుర్తించి సద్వినియోగం చేసుకోవాలి' అని ఆత్మకూరు ఆర్డీఓ కే మధులత పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ పరిధిలోని ఆంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు ట్రెయినీ కలెక్టర్ సంజనా సిన్హాతో కలిసి ఆర్డీఓ ఓటు హక్కుపై గురువారం అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ కిషోర్‌రెడ్డి, తహసీల్దార్ జగదీష్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ పాల్గొన్నారు.

చేజర్ల: మండల కేంద్రమైన చేజర్లలో జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. తొలుత విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తహసీల్దార్ కృష్ణ, హెచ్‌ఎం హైమావతి పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ సతీష్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించి సీనియర్ ఓటర్లను సత్కరించారు. ఆర్ఐ రవికుమార్ పాల్గొన్నారు.

మర్రిపాడు: మర్రిపాడులో తహసీల్దార్ ఆనందరావు ఆధ్వర్యంలో జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బస్టాండ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సీనియర్‌ఓటర్లను సన్మానించారు. ఆర్ఐ సురేంద్ర పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరంలో తహసీల్దార్ సుభాషిణి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉదయగిరి: ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం రాజారమేష్‌ప్రేమ్ కుమార్ అన్నారు. పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈవీఎంలపై ఆర్వో అవగాహన కల్పించారు. కొత్త ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లను సత్కరించారు. సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సానా శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఫాజిహా పాల్గొన్నారు.

కొండాపురం: డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు.



ఉదయగిరిలో ఈవీఎంలపై అవగాహన



కొండాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



ఆత్మకూరులో సీనియర్ ఓటర్లకు సత్కారం

సంగం: సంగంలో తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



ఖోఖోలో రాణించిన వింజమూరు జట్టు

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. గురువారం జరిగిన పోటీల్లో ఖోఖో బాలుర విభాగంలో కొండాపురం ప్రథమ, వింజమూరు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో దుత్తలూరు ప్రథమ, వరికుంటపాడు ద్వితీయస్థానాల్లో రాణించాయి. షటిల్ బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో కొండాపురం ప్రథమ, వింజమూరు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. క్రికెట్ బాలుర విభాగంలో వింజమూరు ప్రథమ, సీతారామపురం ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. వాలీబాల్ బాలుర విభాగంలో సీతారామపురం ప్రథమ, కలిగిరి ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. బాలికల విభాగంలో వింజమూరు ప్రథమ, కొండాపురం ద్వితీయ స్థానంలో రాణించాయి.

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీల్లో భాగంగా గురువారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. పురుషుల విభాగంలో ఫైనల్ మ్యాచ్‌లో నెల్లూరుపాళెం జట్టుపై మర్రిపాడు మండలం సింగనపల్లి సచివాలయం జట్టు ఘన విజయం సాధించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైంది. ద్వితీయ స్థానంలో ఆత్మకూరు, తృతీయ స్థానంలో చేజర్ల జట్లు నిలిచాయి. మహిళల విభాగంలో చేజర్ల జట్టు విజయం సాధించినట్లు పీడీ తిరుపతయ్య తెలిపారు.



క్రికెట్ విజేతగా నిలిచిన సింగనపల్లి జట్టు

పెన్షనర్ల ప్రదర్శన

ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట గురువారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ మధులతకు వినతి పత్రం అందజేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు, నారయ్య, వైవీ రమణయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా



గొట్టిపాటి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి

• ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేసి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని సర్వాయపాళెంలో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో కలిసి వేమిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి వంటి గొప్ప నాయకుడు మన రాష్ట్రానికి ఉండడం మనందరి అదృష్టమన్నారు. వైఎస్ జగన్ ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా తాను, కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నామని, తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 135కుపైగా వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో బోగోలు మండలం ముంగమూరు, కప్పరాళ్లతిప్ప గ్రామాల్లో వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ దానగుణం కలిగిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా గెలిపించుకోవడం ద్వారా కావలి నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకోవచ్చన్నారు. ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ తుళ్లూరు శ్రీనివాసులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటికి నివాళి

కావలి మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండపనాయుడు వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎంపీ వేమిరెడ్డి , ఎమ్మెల్యే రామిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



విజయీభవ యాత్రలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

• ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సంగం: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన వంగల్లులో విజయీభవ యాత్ర నిర్వహించారు. తొలుత గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు లేబూరు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గంగపట్నం చంద్రశేఖరయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, ఎంపీటీసీ పులగం శంకర్‌రెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వంగల్లు సచివాలయం పరిధిలో రూ.10 కోట్లను సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు సంక్షేమాభివృద్ధిని అందించే బాధ్యత తమపై ఉందని, అలాంటి సంక్షేమాభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీని మళ్లీ ఆశీర్వదించి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. మాజీ మండల కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు తుంగా ఇందూదర్‌రెడ్డి, ఎం దేవసహాయం, నాయకులు మాధవరెడ్డి, వాసుదేవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, మధురెడ్డి, సర్పంచ్ మానికల చందన్‌కుమార్, బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం

అల్లూరు: పేదల ప్రభుత్వాన్ని గెలిపించుకునే బాధ్యత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లపై ఉందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. ఇస్కపల్లి, ఇందుపూరు పంచాయతీల సచివాలయ వలంటీర్లు, నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, సర్పంచ్ రంజిత్, నాయకులు నీలం సాయికుమార్, బీద రమేష్, కొండూరు శీనయ్య, వాసు, కోడూరు సాధిక్‌రెడ్డి, షేక్ రెహానాబేగం, షేక్ ఉస్మాన్ షరీఫ్, చెంతాటి కరుణాకర్, నిమ్మల భాస్కర్, మేడా శ్రీనివాసులరెడ్డి, వెంకయ్య పాల్గొన్నారు.